ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి
ఆదివారం | 09 , 2024 | పేజీలు : 03

## ఎంఎల్‌సిగా తీన్మార్ మల్లన్న



వార్త మెయిన్‌లో...

### నిషేధిత (బిటి 3) నకిలీ పత్తి విత్తనాలు

# పట్టుకున్న టాస్క్ ఫోర్స్ పోలీసులు

ఇద్దరు నిందితుల అరెస్ట్,

60 కిలోల నకిలీ విత్తనాలు స్వాధీనం

**ప్రజాపక్షం/ మంచిర్యాల క్రైం :** నకిలీ విత్తనాలను రూపుమాపేందుకు రామగుండం కమీషనరేట్ పరిధిలో గట్టి నిఘా వ్యవస్థ ఏర్పాటు చేయడం జరిగిందని, నకిలీ విత్తనాలు, ఎరువుల అమ్మకం, రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని టాస్క్ ఫోర్స్ సిఐ సంజయ్, ఎస్ఐ లచ్చన్న అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా హాజీపూర్ మండలంలోని ముల్కల వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న నకిలీ పత్తి విత్తనాలను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్తీ, నకిలీ విత్తనాల రూపుమాపి రైతుకు అండగా నిలిచేందుకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, రైతులను నట్టేట ముంచుతున్న నకిలీ విత్తనాల సరఫరా జీరో స్థాయికి తీసుకరావడం, సమూలంగా నిర్మూలించడమే లక్ష్యంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని టాస్క్ ఫోర్స్ బృందాలు, స్థానిక పోలీసు అధికారులు, సిబ్బంది పని చేయడం జరుగుతుందన్నారు. మంచిర్యాల జోన్ లోని హాజీపూర్ స్టేషన్ పరిధిలోని ముల్కాల వద్ద జగిత్యాల జిల్లా కోరుట్ల నుండి మంచిర్యాల వైపు రెండు సంచులతో ద్విచక్ర వాహనంపై వస్తున్న ఇద్దరు అనుమానితులను నిలిపి సంచులను తనిఖీ చేయగా సుమారు లక్షా ఎనభై వేల రూపాయల విలువైన 60 క్వింటాళ్ల ప్రభుత్వ నిషేధిత (బిటి 3) నకిలీ విత్తనాలు గుర్తించడం జరిగిందని తెలిపారు. నింధితులను అదుపులోకి తీసుకుని విచారించగా వారి పేర్లు గుండవేని రాజశేఖర్, ముచ్చెర్ల సంపత్ తెలిపారన్నారు. అట్టి పత్తి విత్తనాలు జగిత్యాల జిల్లా కోరుట్ల కి చెందిన షాబుద్దీన్ అనే వ్యక్తి వద్ద తక్కువ ధరకు కొనుగోలు చేసి మంచిర్యాల ప్రాంతంలోని అమాయకపు రైతులకు ఎక్కువ ధరకు అమ్ముట కొరకై తీసుకువెళుతున్నామని తెలపడం జరిగిందని తెలిపారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులు నకిలీ గింజలను సరఫరా చేయడానికి ఉపయోగించే బైక్ మరియు నకిలీ (బిటి) పత్తి విత్తనాలను స్వాధీన పర్చుకొని నిందితులను హజీపూర్ పోలీస్‌లకు అప్పగించడం జరిగిందని తెలిపారు.



# చిన్నారికి శవపంచనామా..



తల్లితండ్రుల పిర్యాదు మేరకే!

**ప్రజాపక్షం/ఎల్లారెడ్డిపేట :** ఎల్లారెడ్డిపేట మండలంలోని ఓచిన్నారికి శవపంచనామ నిర్వహించారు. వివరాల్లోకి వెళితే పోలీసుల స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో బుర్కరాకేష్ షేక్ కైరుబి దంపతుల రెండవ కూతురు( అన్విశ్రీ)జూన్ మూడోతేదిన మృతి చెందింది.మంగళవారం గిద్దచెరువు శ్మశానవాటిక సమీపంలో కుటుంభ సభ్యులు మృతదేహాన్ని పూడ్చిపెట్టారు.మూడోతేదిన సోమవారంరోజున నాలుగునెలల పసిపాప సూదిమందు(టీకా)తో మృతి చెందిందని అనారోగ్యంతో మృతి చెందినదా ఇతరాత్ర కారణాల వలన మృతి చెందిందా తల్లితండ్రులకు తెలవలేదు. ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంలో టీకా వేశారని అందుకు సరియైన వైధ్యం అందలేదా అనే కారణాలు తెలియరాలేదు.అంతకు ముందే చిన్నారికి జ్వరంతో ఉందని ఆరోగ్య కేంద్ర సబ్ సెంటర్ వద్దకు తీసుకువెళ్ళారు.తదనంతరం పసిపాపకు వాంతులు,విరేచనాలు అయ్యాయని పిర్యాదులో పేర్కొన్నారు.ఆరోగ్యం పూర్తిగా క్షీణించి మరణించి ఉంటుందని అరోపించారు.

అధికారుల నిర్లక్ష్యం అను సందేహంతో చిన్నారి తల్లితండ్రులు పోలీసులకు పిర్యాదు చేశారని సమాచారం.శనివారం ఎల్లారెడ్డిపేట పోలీసు

ఎస్సై రమాకాంత్ అద్వర్యంలో చిన్నారి మృతదేహాన్ని వెలికితీసి సంబంధిత వైద్య రాష్ట్ర,జిల్లా అధికారుల బృందంతో చిన్నారి మృతదేహానికి శవపరీక్షలు నిర్వహించారు.దీనిపై మండల వైధ్యాధికారిణి ప్రజాపక్షం ప్రతినిధి వివరణ కోరింది.ఎవరి నిర్లక్ష్యంతో అయిన అధికారుల నిజనిర్ధారణతో తేలిపోతుందని పేర్కొన్నారు.శవపంచనామకు తమకు పిలవలేదని అన్నారు.చరవాణిలో మాత్రం చిన్నారి ఏ మందు టీకా ఇచ్చారో తెలుసుకున్నారని ఎల్లారెడ్డిపేట వైధ్యాధికారిణి తెలిపారు.చిన్నారులు మాకు దైవంతో సమానమని వైధ్యం విషయంలో అందరిని కారణాలు అడిగిన తర్వాతే సూది మందు ఇవ్వడం జరుగుతుందని బదులిచ్చారు.ఏది ఏమైనా రిపోర్టులు వచ్చిన తర్వాతే విషయాలు నిగ్గు తేలుతాయని సమాధానమిచ్చారు.

### ప్రభుత్వ విప్‌ను కలిసిన

# మున్నూరు కాపు నేతలు



ప్రమాణ స్వీకారోత్సవానికి ఆహ్వానం

**ప్రజాపక్షం/ధర్మపురి :** ఉమ్మడి ధర్మపురి మండలంతో పాటు జగిత్యాల జిల్లాలోని వివిధప్రాంతాలకు చెందిన మున్నూరు కాపు నాయకులు శనివారం ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్ ధర్మపురి క్యాంప్ ఆఫీస్‌లో కలిశారు. ఆదివారం ఉదయం 10గంటలకు జగిత్యాల జిల్లా కేంద్రంలో బిఎల్‌ఎన్ గార్డెన్‌లో జరిగే జిల్లా మున్నూరు కాపు సంఘం కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి హజరు కావాలని అడ్లూరిని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్‌ను మర్యాదపూర్వకంగా శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఓడ్నాల రాజశేఖర్, రాచకొండ శ్రీరాములు, చిట్ల రమణ, పుప్పాల గంగాధర్, లైశెట్టి వెంకటి, జంగిలి ఓంకార్, సొల్ల భీమయ్య, చీపిరిశెట్టి రాజేష్, సొల్ల నరేష్, సంగి నర్సయ్య, సంగి ఆనంద్, గాండ్ల రమేష్, సీర్నెని నరేష్, సంగి చిన్న నర్సయ్య, చుక్క గంగారెడ్డి, బండి మహేష్, ప్రవీణ్, కాశెట్టి రమేష్, భీమ సంతోష్, సమిండ్ల శ్రీనివాస్, తీగల వెంకన్న, మసర్తి రాజిరెడ్డి, దసర్తి పూర్ణ చందర్, పొలంపల్లి మల్లేశం, సిగిరి అంజన్న, చుక్క తిరుపతి, సుంకం గంగారెడ్డి, కేతి మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

# నివాళి అర్పించిన జువ్వాడి కృష్ణారావు



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : కోరుట్ల నియోజక వర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో తెలు దేవన్న శనివారం మరణించగా సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు డబ్బా గ్రామంలోని మృతుని ఇంటికి వెళ్లి మృతదేహానికి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. జువ్వాడి కృష్ణారావు వెంట మెట్‌పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తీపిరెడ్డి అంజిరెడ్డి, జెట్టి లింగం, ఎల్లాల వెంకటరెడ్డి, ఎంపిటిసి సభ్యులు శంకర్, జాన్, తెలు రమేష్, జీవన్, నర్సయ్య, రాజేష్ తదితరులు ఉన్నారు.

# రామోజీరావు చిత్రపటానికి నివాళి..



ప్రజాపక్షం/ఇబ్రహీంపట్నం : రామోజీరావు మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, పడిపోయా సినిమా నిర్మాత, సీనియర్ జర్నలిస్టు భరత్ కుమార్ అంకతి అన్నారు. శనివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో రామోజీరావు చిత్రపటం ఏర్పాటు చేసి నివాళి అర్పించారు. కార్యక్రమంలో రాధారపు ప్రభాకర్, పట్నం నర్సయ్య, ఆరె నరేందర్, కట్కం రాజశేఖర్, అద్దాల శ్రీనివాస్, బర్మ నగేష్, అరుణ్, బండ మీది రాజేష్ పాల్గొన్నారు.

# గ్రూప్ 1 అభ్యర్థులకు అందుబాటులో ఆర్టీసీ సేవలు



ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : జగిత్యాల జిల్లా కేంద్రంలో నేడు గ్రూప్ 1 పరీక్ష వ్రాసే అభ్యర్థులందరికి ఆర్టీసీ బస్సు సేవలు అందిస్తామని జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ సునీత తెలిపారు. ఆదివారం పరీక్ష రాసే అభ్యర్థులు తమ తమ గ్రామాల నుండి జగిత్యాల చేరుకునేందుకు టిజిఎస్ ఆర్టీసి జగిత్యాల డిపో పక్షాన తగినన్ని బస్సులను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధర్మారం, ధర్మపురి, రాయికల్, కడెం, జన్నారం, పెగడపల్లి, కరీంనగర్ రూట్లలో బస్సులను నడపనున్నట్లు డిఎం వివరించారు. అభ్యర్థులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# తీన్మార్ మల్లన్న గెలుపుపై హర్షం

ప్రజాపక్షం/జగిత్యాల జిల్లా ప్రతినిధి : నల్లగొండ పట్టభద్రుల శాసన మండలి సభ్యుడిగా తీన్మార్ మల్లన్న(చింతపండు నవీన్) విజయం సాధించడంపై పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు కాంగ్రెస్‌కు అండగా నిలిచి తీన్మార్ మల్లన్న విజయంలో భాగస్వాములు కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీగా విజయం సాధించిన చింతపండు నవీన్‌కు జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు.

# మంత్రిపై నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదు



ప్రజాపక్షం/జమ్మికుంట : రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్‌పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలను ఇల్లందకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని ఖండించారు. మంత్రిపై నిరాధారమైన ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జమ్మికుంటలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్టీపిసి నుంచి వస్తున్న బూడిద లారీలను హుజురాబాద్‌లో ఆపి ఓవర్‌లోడ్‌తో నడుస్తున్నాయని, 32 టన్నుల కంటే అధిక లోడ్ చేసి నడుపుతున్నారని, అందుకు మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ముడుపులు ముడుతున్నాయని కౌశిక్ రెడ్డి ఆరోపించడం సరికాదన్నారు. బూడిద లారీలు, ఇసుక లారీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నడుస్తున్నాయా? గతంలో నడిచాయా? ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. గత ప్రభుత్వంలో మానేరు వాగు నుంచి ఇసుకను ఇష్టానుసారంగా అధిక లోడులతో తీసుకెళ్లారని, అప్పుడు ఈ ప్రాంతంలోని వావిలాల, తనుగుల, గండ్రపల్లి, శాయంపేట, ధర్మారం, కొత్తపల్లితో పాటు హుజురాబాద్ నియోజకవర్గం రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని తెలిపారు. రోడ్లు ఛిద్రంగా మారి అస్తవ్యస్తంగా తయారు కావడానికి కారణం అధిక లోడు రవాణా కాదా? అని ప్రశ్నించారు. ఆ సమయంలో ప్రశ్నించని కౌశిక్ రెడ్డి ఇప్పుడెందుకు ఆరోపిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. బూడిద లారీల యాజమాన్యం నుంచి పైసలు వసూలు చేయడం కోసమే ఎమ్మెల్యే లారీలు ఆపుతున్నాడనదంలో సందేహం లేదన్నారు. తెలంగాణ నుంచి కౌశిక్ రెడ్డిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి పొన్నం ప్రభాకర్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తే హుజురాబాద్‌లో తిరగనివ్వమని హెచ్చరించారు.

# జగ్గయ్యపల్లిలో పెట్రోల్ బంకు ప్రారంభోత్సవం



పాల్గొన్న ఎంఎల్ఎ పాడి కౌశిక్ రెడ్డి

ప్రజాపక్షం/జమ్మికుంట : రైతులకు, వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించడంలో సొసైటీలు ఉపయోగపడతాయని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. జమ్మికుంట మండల పరిధిలోని జగ్గయ్యపల్లి గ్రామంలో నూతనంగా పెట్రోల్‌బంకును ఆయన ప్రారంభించారు. పెట్రోల్ బంక్‌తో పాటు ఏటిఎం, ఆయిల్ చేంజ్, 24 గంటల పాటు అందుబాటులో తీసుకువచ్చామని తెలిపారు. రైతులు వాహనదారులు దీన్ని ఉపయోగించుకోవాలని కోరారు. అనంతరం సొసైటీ చైర్మన్ పొనగంటి సంపత్ మాట్లాడుతూ 2018లో డీజిల్ బంక్‌గా ఏర్పడ్డ ఈ బంకు అనతికాలంలోనే నాణ్యమైన డీజిల్ అందించి ప్రజల మన్ననలను పొందిందని, రైతుల, వాహనదారుల విజ్ఞప్తి మేరకు పెట్రోల్ బంకును ప్రారంభించుకున్నామని తెలిపారు. జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, సొసైటీ సీఈఓ రవి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, సొసైటీ మాజీ సీఈవో ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి సీఈవో రవి, డైరెక్టర్లు, మాజీ సర్పంచులు, సొసైటీ మాజీ సీఈవో ప్రకాష్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్, వరంగల్ కో ఆపరేటివ్ మెటివేటర్ పొనగంటి రాజయ్య, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తెలుగు జాతి గర్వించే స్థాయి వ్యక్తి రామోజీ రావు



ప్రజాపక్షం/ఆసిఫాబాద్ ప్రతినిధి : రామోజీరావు ఒక శక్తి అని, రామోజీరావు మరణం దేశానికి, తెలుగు జాతికి తీరని లోటు అని ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు. రెబ్బెన మండలంలో ఆర్ అండ్‌బి గెస్ట్ హౌస్ ఆవరణలో ఎఐటియుసి ఆధ్వర్యంలో రామోజీ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బోగే ఉపేందర్ మాట్లాడుతూ రామోజీ రావు మరణం చాలా బాధాకరమని, ఆయన జీవితకాలంలో 5060 సంవత్సరాలు సుదీర్ఘంగా సమాజానికి సేవ చేశారని కార్మిక, కర్షక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడంలో దేశంలోనే రామోజీరావు పాత్ర అత్యంత కీలకమని గుర్తు చేశారు. ఒక సామాన్య కుటుంబంలో పుట్టి అసామాన్య విజయాలు సాధించిన ఆయన మృతి ఆవేదనకు గురిచేసిందన్నారు. రామోజీరావు తెలుగు రాష్ట్రాలకు, దేశానికి ఎన్నో సేవలు అందించారని, తెలుగువారి జీవితాల్లో అత్యంత ప్రభావవంతమైన ముద్ర వేసిన ఆయన తెలుగు ప్రజల ఆస్తి అని కొనియాడారు. రామోజీరావు మరణం తెలుగు ప్రజలకే కాకుండా దేశానికి కూడా తీరనిలోటని, సొంత డబ్బుతో ఎన్నో గ్రామాలకు ఎన్నో సేవలు చేశారని, యువతకు ఉపాధి కల్పించే దిశగా కృషి చేశారని అన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూర్చాలని, అలాగే ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి మండల అధ్యక్షుడు అరికిల్ల స్వామి, నాయకులు శంకర్, నందు, గుండేటి సమ్మయ్య, తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# బిసి సంఘం ముసుగులో అర్థరహిత మాటలు



ప్రజాపక్షం/చిగురుమామిడి : కాంగ్రెస్‌లో సరైన గుర్తింపు లేని చిగురుమామిడి జడ్పిటిసి గీకురు రవీందర్ బిసి సంఘం ముసుగుతో రాజకీయం చేస్తూ పబ్బం గడుపుతూ అర్థరహిత మాటలు మాట్లాడుతున్నారని బిజెపి ఓబిసి మోర్చా మండల అధ్యక్షుడు గర్దాస్ సతీష్ అన్నారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో బిజెపి మండల అధ్యక్షుడు పైడిపల్లి శ్రీనివాస్‌తో కలిసి ఆయన మాట్లాడారు. బిసిల న్యాయమైన డిమాండ్లు, హక్కుల గురించి మాట్లాడకుండా బిసి కండువా కప్పుకుని స్థాయికి మించి అనవసరమైన విషయాలు మాట్లాడడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత బిసిల రిజర్వేషన్ 4 శాతం తగ్గించి మైనార్టీలకు కేటాయిస్తామంటే కనీసం నోరు మెదపలేని వ్యక్తి బిసిల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. దేశంలో బడుగు బలహీన వర్గాల కోసం పనిచేసింది మోదీ ప్రభుత్వమని, ఎస్సీల అభ్యున్నతికి వర్గీకరణ చేపడతామని స్పష్టంగా చెప్పారని పేర్కొన్నారు. మరోసారి బిజెపిపై అర్థరహిత మాటలు మాట్లాడితే సహించేది లేదని హెచ్చరించారు. సమావేశంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి పొన్నం శ్రీనివాస్, ఓబిసి మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు ముంజ చంద్రయ్య, బిజెపి మండల ఉపాధ్యక్షులు కంది శంకర్, కార్యదర్శి బుర్ర శ్రీనివాస్, ఓబిసి మోర్చా మండల ఉపాధ్యక్షుడు గట్టు ఎల్లయ్య, మండల కార్యదర్శి నడిగొట్టు కిరణ్, బిజెపి నాయకులు బుజ్జన్న, పెండ్యాల రాజేందర్, నిమ్మ రమాకాంత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, రాకేష్, వంశీ తదితరులున్నారు.

# మంత్రి పొన్నంపై అసత్యపు ఆరోపణలు సహించేది లేదు

ప్రజాపక్షం/ఇల్లందకుంట : హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఎన్టీపిసి నుంచి వస్తున్న బూడిద లారీలను ఆపి ఓవర్‌లోడ్‌తో నడుస్తున్నాయని, 32 టన్నుల కంటే అధిక లోడ్ చేసి నడుపుతున్నారని, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు ముడుపులు ముడుతున్నాయని అసత్యపు ఆరోపణలు చేయడాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఫిషర్‌మెన్ చైర్మన్ బండి మల్లేష్ తీవ్రంగా ఖండించారు. మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. ఈ బూడిద లారీలు, ఇసుక లారీలు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే నడుస్తున్నాయా? గతంలోనూ నడిచాయా? ప్రజలు ఆలోచించాల్సిన అవసరముందన్నారు. గత ప్రభుత్వంలో మానేరు వాగు నుంచి ఇసుకను ఇష్టానుసారంగా అధిక లోడులతో తీసుకెళ్లారని, అప్పుడు ఈ ప్రాంతంలోని వావిలాల, తనుగుల, గండ్రపల్లి, శాయంపేట, ధర్మారం, కొత్తపల్లితో పాటు హుజురాబాద్ నియోజకవర్గం రోడ్లు మొత్తం ధ్వంసం అయ్యాయని మల్లేష్ తెలిపారు. ఇలాంటి అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు.

# ప్రమాదంగా మారిన విద్యుత్‌లైన్ తొలగింపు

ప్రజాపక్షం/శ్రీరాంపూర్ : శ్రీరాంపూర్ ప్రాంతం 6వ వార్డు సుందరయ్య నగర్ లోని ఒకరి ఇంటి మీద ప్రమాదవశాత్తు విద్యుత్ తీగ పడడంతో వర్షం పడినప్పుడల్లా ఆ ఇంటికి కరెంట్ షాక్ రావడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ప్రమాద సంఘటన తెలుసుకున్న వార్డు కౌన్సిలర్ పూదరి కుమార్ పాత విద్యుత్ స్తంభాన్ని తొలగించి, స్వంత ఖర్చులు రూ. 6000 లతో నూతన విద్యుత్ పోల్ వేయించారు. ప్రమాదకర సమస్యకు పరిష్కారం చూపిన వార్డు కౌన్సిలర్ కు ఆ ప్రాంతవాసులు, ఇంటి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# అనుమానస్పదంగా యువకుడి మృతి

ప్రజాపక్షం/వాంకిడి : మండలంలో యువకుడు అనుమానస్పదంగా మృతి చెందాడు. వాంకిడి మండలంలోని కనార్ గ్రామానికి చెందిన కళ్యాణ్ (18) అనే యువకుడు శనివారం పెరట్లో వెళ్లి అక్కడే కిందపడి అరిచాడు. యువకుడు పెరట్లో కింద పడి అరవడం గమనించిన చుట్టు పక్కల వారు వెంటనే అతన్ని ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యంలో యువకుడు మృతి చెందినట్లు వాంకిడి ఎస్ఐ సాగర్ తెలిపారు. యువకుడి మృతికి గల కారణాలు తెలియాల్సి ఉందని, మృతుడు కుటుంబ సభ్యులు, స్థానికులు ఇచ్చిన వివరాల ప్రకారం కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు.

# ఆర్ఎంపి, పిఎంపి సంఘం అభివృద్ధికి కృషి

ప్రజాపక్షం/ఇల్లందకుంట : ఇల్లందకుంట గ్రామీణ ఆర్ఎంపి, పిఎంపిల సంఘం అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని శ్రీరామ ఆదర్శ వైద్యుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు మండల జయమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఆర్ఎంపిల సమావేశం జిల్లా అధికార ప్రతినిధి పైడిపల్లి భీమన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరామ ఆదర్శ వైద్యుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మండల జయమూర్తి ప్రధాన కార్యదర్శిగా పంజాల తిరుపతి, కోశాధికారిగా కోడం శంకర్, గౌరవ అధ్యక్షులుగా సిరికొండ సాంబమూర్తి, ఉపాధ్యక్షులుగా దాంతుల రాజేషం, కోదండరాం, ప్రచార కార్యదర్శి అర్జున్, సంయుక్త కార్యదర్శిగా చిరంజీవి, సహాయ కార్యదర్శిగా సురేష్, ఎడిక్రీ కమిటీ మెంబర్ ఎడ్ల సమ్మన్న, అధికార ప్రతినిధిగా సదానందంలను నూతన కమిటీని ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు తన నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

# గ్రూప్ -1 ప్రిలిమినరీ పరీక్ష ఏర్పాట్లు పూర్తి

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** జూన్ 9న ఆదివారం నిర్వహించబడే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్ష కోసం పెద్దపల్లి జిల్లా పరిధిలోని 14 సెంటర్లలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పెద్దపల్లి రీజనల్ కోఆర్డినేటర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.లక్ష్మీ నర్సయ్య శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రూప్1 పరీక్షకు పెద్దపల్లి జిల్లా పరిధిలోని పెద్దపల్లిలో 6, సుల్తానాబాద్ లో 2, రామగిరిలో ఒకటి, రామగుండంలో 5 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, మొత్తం 6098 మంది అభ్యర్థులు హాజరు కానున్నట్లు తెలుపుతూ,పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ తెలియజేసిన సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు. పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 9 గంటల నుండి పరీక్షా కేంద్రం లోకి అనుమతించడం జరుగుతుందని, 10 గంటల లోపే పరీక్షా కేంద్రం లోపలికి చేరుకోవాలని, 10 గంటల తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లభించదని తెలియజేసారు.అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఐడి కార్డ్, మూడు ఫోటోలు తీసుకురావాలని, షూస్ ధరించకుండా కేవలం చెప్పులు ధరించి రావాలని, బయో



మెట్రిక్ అటెండెన్స్ ఉన్నందున అభ్యర్థులు ఎవరు కూడా మెహందీ,కోన్ లాంటివి లేకుండా చూసుకొని పరీక్షా కేంద్ర సిబ్బందికి సహకరించాలని కోరారు. పరీక్షా కేంద్రంలోకి ఎలాంటి ఎలక్ట్రానిక్ డివైజెస్, చేతి గడియారాలు, సెల్ ఫోన్లు తీసుకొని వెళ్ళడానికి అనుమతి లేదని, ఉదయం 9 గంటల లోగా పరీక్షా కేంద్రానికి అభ్యర్థులు చేరుకోవాలని పెద్దపల్లి రీజనల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.లక్ష్మీ నర్సయ్య ఆ ప్రకటనలో కోరారు.

## లోకేశ్వరం పోలీస్ స్టేషన్ సందర్శించిన ఎస్‌పి



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** లోకేశ్వరం పోలీస్ స్టేషన్ నందర్శించిన ఎస్పీ జానకి ఏఎస్పీ కాంతి లాల్ సందర్శించడం జరిగిందని తెలియజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ జానకి మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పలు రికార్డులను రిసెప్షన్ టెక్నికల్ రూమ్ పరిసరాలను పరిశీలించడం జరిగిందని మండల ప్రజలకు సైబర్ నేరాల పట్ల అప్రమత్తం చేయాలని ప్రజలను చైతన్య పరచాలని అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కు పాదం మోపాలని పలు సూచనలు తెలియజేశారు.

## అదుపుతప్పి కార్ బోల్తా...



**ప్రజాపక్షం/ముత్తారం :** పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం మైదం బండ గ్రామ శివారులోని చెరువు వద్ద అదుపుతప్పి కారు బోల్తా స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.సెంటనరీ కాలని నుండి జమ్మికుంట కు వెళ్తున్న TS 22H 9699 నెంబర్ గల కారు మైదంబండ శివారులోని ఖాలీస్ మాటు వద్ద గోర్లను తప్పించబోయి అదుపు తప్పి బోల్తా పడడంతో కారులో ముగ్గురు ప్రయాణిస్తుండగా ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు.

## పెద్దపల్లిజిల్లాలో ధ్రువపత్రాలు పరిశీలించిన డిఇఓ

**ప్రజాపక్షం/పెద్దపల్లి ప్రతినిధి :** పెద్దపల్లి జిల్లాలోని తెలుగు, హిందీ, ఉర్దూ భాషా పండితులు, వ్యాయామ ఉపాధ్యాయులు ఈనెల 9, 10 తేదీలలో ఆదివారం, సోమవారం మండల వనరుల కేంద్రం, పెద్దపల్లి నందు నిర్వహించు ధృవపత్రాల పరిశీలనకు ఉదయం 10 గంటల నుండి ఒరిజినల్ సర్వీసు బుక్, ఒరిజినల్ సర్టిఫికెట్స్, ర్యాంక్ కార్డు, అపాయింట్మెంట్ ఆర్డర్స్, రెండు సెట్ల జిరాక్స్ కాపీలను తీసుకొని హాజరు కావాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.


## ఇంటింటా ఆరోగ్య సిబ్బంది ఎల్ఎంపి సర్వే



**ప్రజాపక్షం/కోనరావుపేట :** రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండల కేంద్రంతో పాటు ధర్మారం, గ్రామాలలో మండల హెల్త్ సూపర్‌వైజర్ శ్రీదేవి, ఆరోగ్య సిబ్బందితో కలిసి ఇంటింటి తిరుగుతూ ఎల్ఎంపి సర్వే నిర్వహించారు. ప్రతి నెల తప్పకుండా ఎల్ఎంపి తేదిలను ఆశా వర్కర్లు రిజిస్టర్లలో నమోదు చేసుకోవాలని ఆశా వర్కర్లను సూచించారు. ఎల్ఎంపి తేదిలను ఆశా వర్కర్లకు ప్రతి నెల తెలియజేయాలని మహిళలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు బుజ్జి, సునంద, ఆశా వర్కర్లు లావణ్య, బాల రాజవ్వ, దేవేంద్ర పాల్గొన్నారు.

## వికలాంగుల సంఘం జిల్లా ప్రచార కార్యదర్శిగా సంపత్

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ వికలాంగుల సంఘం పెద్దపల్లి జిల్లా ప్రచార కార్యదర్శి గా ముత్తారం మండల సీతంపల్లి గ్రామానికి చెందిన మామిడి సంపత్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వికలాంగుల సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మేకల సమ్మయ్య జిల్లా కేంద్రంలో జరిగిన సమావేశంలో నియామక ఉత్తర్వులు జారీచేశారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా వికలాంగుల హక్కుల కోసం వారి అభివృద్ధి కోసం పాటుపడతానని అన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సంపత్ మాట్లాడుతూ వికలాంగు సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా కృషి చేస్తానని తెలిపారు. ఉద్యోగ నిరుద్యోగ వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యలు సాధనే లక్ష్యంగా విద్య వైద్య ఉపాధి సంక్షేమ పథకాలు వికలాంగులకు హక్కులు సాధించే దిశగా తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఆత్మగౌరవం రాజాధికారం కోసం 2016 చట్టం అందరికీ అవగాహన చేస్తూ వికలాంగుల ఆర్థిక మానసిక అభివృద్ధి కోసం ఎల్లవేళలా పనిచేస్తూ రాష్ట్ర కమిటీ ఆలోచన మేరకే నాకు నియమాల ప్రకారం నడుసుకుంటానని తన నియామకానికి సహకరించిన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బొట్ల సుమతి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పొన్నగంటి లలిత,దేవి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్లయ్య గౌడ్ తోపాటు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.



## కేంద్ర ప్రభుత్వం రామోజీరావుకు భారత రత్న ప్రకటించాలి

**ప్రజాపక్షం/రామగిరి :** ఈనాడు సంస్థల అధినేత రామోజీరావు జీవితం ఎందరికో స్ఫూర్తిదాయకమైనదని కమాన్ పూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సంస్మరణ సభలో వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా రామోజీ రావు చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడారు. సామాన్య స్థాయి నుంచి అంచాలంచెలుగా ఉన్నత స్థాయికి రామోజీ రావు ఎదిగారాన్నారు. ఒకప్పుడు పత్రికలు గ్రామాలకు చేరాలంటే ఒకటి రెండు రోజులు పట్టేది. ఈనాడు పత్రికను స్థాపించి సూర్యోదయం వేల పల్లెపల్లెకు గడప గడపకు పత్రిక చేరేలా విప్లవత్మాక మార్పులు తీసుకవచ్చారాన్నారు. స్థానిక సంఘటనల సమాచారం కూడ ప్రజలు తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో జిల్లా ఎడిషన్లను అందుబాటులోకి తీసుకరావడంతో పాటు మరింత పల్లెల వార్తలకు ప్రాధాన్యత కల్పించడం కోసం నియోజకవర్గం పేజీలు తీసుకవచ్చి ప్రజా సమస్యలు పరిష్కానికి వేదికగా మార్చారాన్నారు. ఈనాడు పత్రికతో పాటు ఈటీవి ని దేశ వ్యాప్తంగా 8 బాషల్లో ప్రజలకు సమాచారం



అందిస్తూ ప్రజలకు ప్రభుత్వాలకు మధ్య వారధిగా నిలిపారన్నారు. అంతేకాకుండా ఎన్నో వ్యాపార సంస్థలు ఏర్పాటు చేసి వేలాది మందికి ఉపాధి కల్పించిన మహనీయుడన్నారు. ఎన్నో రంగాల్లో విశేష సేవలందించిన రామోజీ రావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న అవార్డు తో సత్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బండ సాయి పాత్రికేయులు జబ్బార్ ఖాన్, ఆరేపెల్లి శంకర్, దండే కృష్ణ, నల్లవెల్లి శంకర్ బొమ్మగాని అనిల్, రంగు సత్యనారాయణ గౌడ్, నీలం శ్రీనివాస్, ఎం ఏ రఫీక్, గుర్రం లక్ష్మీ మల్లు, తోట రాజ్ కుమార్, జంగపల్లి చిన్న శ్రీనివాస్, వడ్లకొండ తిరుపతి గౌడ్, మట్ట రాజయ్య, గుర్రం శంకర్ లతో పాటు పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘల జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/నిర్మల్ రూరల్ :** నిర్మల్ పట్టణము లోని బుధ వార్ పేట్ ఎస్సీ కాలనీలో గల అంబేద్కర్ భవనం లో ఆదివారం రోజున తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం నిర్వహించబడు.ఈ సమావేశంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు గ్రామ,మండల,నియోజకవర్గాల, డివిజన్ స్థాయి నూతన కమిటీల ఏర్పాటు కొరకు పదాధికారుల,కార్యవర్గ సభ్యులందరి అభిప్రాయాలను తీసుకొనబడును సంఘాన్ని బలోపేతం చేయడానికి తగు నిర్ణయాలు తీసుకోవడానికి చేర్చనీయంశాలు మాట్లాడుకొనబడును.రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు ఈ సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుంది.ఈ సమావేశానికి జిల్లా కమిటీ పదాధికారులు కార్యవర్గ సభ్యులు సలహాదారులు,పట్టణ కమిటీ పదాధికారులు,కార్యవర్గ సభ్యులు సకాలంలో హాజరై ఈ సమావేశాన్ని చేయాలని తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రతిక ప్రకటనలో తెలిపారు.

## యువత చదువుతో పాటు క్రీడలపై దృష్టి సారించాలి



**ప్రజాపక్షం/రామగిరి :** యువత చదువు తో పాటు క్రీడలపై దృష్టి సారించాలని మంథని సీఐ ఎన్.వెంకటేశ్వర్లు అన్నారు. సెంటినరీ కాలనీ రాణి రుద్రమదేవి స్టేడియంలో శనివారం ఉదయం స్థానిక అండర్14 చిన్నారుల మధ్య స్నేహ పూర్వక క్రికెట్ మ్యాచ్ ను ఆయన ప్రారంభించారు. ప్రతి విద్యార్థి జీవితంలో విద్యకు ఎంత ప్రాధాన్యమిస్తాడో , అదే తరహాలో క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక శ్రమ లభిస్తుందని, ఎలాంటి రోగాలు దరిచేరవన్నారు. అండర్14 ఏ జట్టు, 16 ఓవర్లలో 186/3 పరుగులు చేయగా, బీ జట్టు182/7 పరుగులు సాధించింది. ఈ కార్యక్రమంలో రామగిరి ఆర్ఎంపీల సంఘం అధ్యక్షులు డాక్టర్ బొద్దుల జగన్, సూదుల ఐలయ్య, సంగెం రాజేందర్, పార్థు, పీవీ రావు, తిరుపతి రెడ్డి, బొడిగే శ్రీధర్, తన్నీరు ప్రదీప్, కెప్టెన్లు పల్లెసాక్షిత్ రావు,పుల్లెల సంప్రీత్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ట్రస్ట్ తరపున 30 బెంచీలు బహుకరణ



**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు బార్ అసోసియేషన్ అభ్యర్థన మేరకు కోర్టుకు హాజరయ్యే కక్షిదార్ల సౌకర్యం కోసం నేడు విశాఖ ట్రస్ట్ తరపున 30 బెంచీలు కోర్టు కి బహుకరించడం జరిగింది. విశాఖ ట్రస్ట్ ధర్మారం మండల కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ, సభ్యులు ఎండీ హఫీజ్ నేడు నంది మేడారం కోర్టు వద్ద బార్ అసోసియేషన్ సభ్యులకు బెంచీలు అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నార అశోక్ రెడ్డి మాట్లాడుతూ కోర్టుకు వచ్చే కక్షిధార్ల సౌకర్యం కోసం బార్ అసోసియేషన్ తరపున 15 రోజుల క్రితం విశాఖ ట్రస్ట్ చైర్మన్, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామి గారిని కోరగా ఆయన సానుకూలంగా స్పందించి నేడు వారి ప్రతినిధుల ద్వారా 30 బెంచీలు బహుకరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు వివేక్ వెంకటస్వామి గారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విశాఖ ట్రస్ట్ ధర్మారం మండల కోఆర్డినేటర్ కాడే సూర్యనారాయణ మాట్లాడుతూ వివేక్ వెంకటస్వామి గారు విశాఖ ట్రస్ట్ ద్వారా అనేక కార్యక్రమాలు చేస్తున్నారని, నంది మేడారం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కి ఇంకా ఎలాంటి సదుపాయాలు కావాలన్న వివేక్ గారి దృష్టికి తీసుకు వెళ్ళి సమకూరుస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సభ్యులు గడ్డం లింగారెడ్డి, ఈదుల ప్రదీప్ రెడ్డి, ఎంపెల్లి ప్రవీణ్, విశాఖ ట్రస్ట్ సభ్యులు ఎండీ హఫీజ్ పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయొద్దు...



**ప్రజాపక్షం/మంథని :** పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయవద్దని మున్సిపల్ చైర్ పర్సన్ పెండ్రి రమా సురేష్‌రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లో నెలకొన్న సమస్యలపై ఆమె స్పందించారు. ఈ మేరకు ఆయా వార్డుల్లో పర్యటించి సిబ్బందితో పారిశుద్ధ్య నిర్వహన పనులు చేయించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలు పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, తడిపొడి చెత్తను వేర్వేరుగా తమ సిబ్బందికి అందించాలన్నారు.ఇంట్లోని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడవేయవద్దని, ప్రతిరోజు ఉదయం ప్రతి వార్డులో తమ సిబ్బంది రిక్షాలతో వస్తారని వారికి చెత్తను ఇవ్వాలని ఆమె సూచించారు.అలాగే 9వ వార్డులో జరుగుతున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆమె పర్యవేక్షించారు. వర్షాలు పడే సూచనలు ఉన్నందున త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డ్రైనేజీ నిర్మాణ పనులు చేస్తున్న క్రమంలో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చొప్పకట్ల హన్మంతరావు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.